APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

శనివారం 26-04- 2025

సంపుటి : 16 | సంచిక : 160 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4 epaper.expresstelugudaily.com

## పాక్ పౌరుల జాబితా పంపండి

- రాష్ట్రల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది.




ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు..

## ఉగ్రదాడికి నిరసనగా
# కొవ్వొత్తుల ర్యాలీ
### ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## అమెరికా కోసమే నానా గడ్డి కరిచాం
### ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం
### పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు



**లాహోర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చింది అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు- బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి.



## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత

**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు.

## కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు
### ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు



**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

## శాంతిభద్రతలపై రాజీలేదు
### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**కాకినాడ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా.. పార్టీతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. కూటి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అలాగే సంక్షేమకార్యక్రమాలకు నిధులు వెచ్చిస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకువెళ్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం
### ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
### శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



**శ్రీనగర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు.

## జబులు నింపుకునేందుకే కాళేశ్వరం
### వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు
### బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు.

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com

Contacts
తెలంగాణ
95500 21491

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

# సుద్ద తవ్వకాలపై విచారణ చేపట్టిన మైనింగ్ రెవెన్యూ అధికారులు

- పెద్దేముల్ మండలం తింసాన్ పల్లి గ్రామ శివారులోని 14 సర్వే నంబర్ లో పెద్ద మొత్తంలో అక్రమ సుద్ద తవ్వకాలు జరిగినట్లు గుర్తించిన మైనింగ్, రెవెన్యూ అధికారులు
- దాదాపు 4,323 మెట్రిక్ టన్నుల సుద్దను తవ్వి ఇతర పొలాల్లో నిల్వ చేసినట్లు గుర్తించిన అధికారులు
- అక్రమ సుద్ద తవ్వకాలపై ప్రభుత్వ,మైనింగ్ నియమ నిబంధనల ప్రకారం త్వరలో పెనాల్టీలు వేస్తాం
- ఏలాంటి అనుమతులు లేకుండా,ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ సుద్ద తవ్వకాలు చేపడితే చట్టరీత్యా కఠినచర్యలు తప్పవు



తాండూర్ మైనింగ్ ఏడి సత్యనారాయణ

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పెద్దేముల్ మండల పరిధిలోని తింసాన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 14 లో జరిగిన సుద్ద తవ్వకాల నేపధ్యంలో శుక్రవారం మైనింగ్, రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సంయుక్తంగా తనిఖీలు చేపట్టి విచారణ చేసి కొలతలు తీశారు.తింసాన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 14 లో పెద్ద మొత్తంలో అక్రమ సుద్ద తవ్వకాలు జరిపినట్లు మైనింగ్,రెవెన్యూ అధికారుల విచారణలో తేలింది.ఈ అక్రమ సుద్ద తవ్వకాలు జరిపిన వ్యక్తులు సర్వే నెంబర్ 14 లో సుద్ద తవ్వకాలు జరిపి పక్కానే ఉన్న పొలాల్లో సుద్ద ఖనిజాలను పెద్ద మొత్తంలో నిల్వ చేసినట్లు అధికారులు గుర్తించారు.అందులో భాగంగా సర్వే నెంబర్ 15,17 లలో 1335. 51 క్యూబిక్ మీటర్ల సుద్దను అక్రమంగా తవ్వి నిల్వ చేసినట్లు అదే విధంగా సర్వేనెంబర్ 14/ఈ/1 (పట్టాదారు పేరు పినేముల అనితా రెడ్డి) భూమిలో 1547.05 క్యూబిక్ మీటర్ల సుద్ద ఖనిజాలను నిల్వ చేసి ఉంచినట్లు అధికారులు గుర్తించారు.మొత్తం దాదాపు 4,323 మెట్రిక్ టన్నుల సుద్దను అక్రమంగా తవ్వి నిల్వ చేసినట్లు అన్ని రకాల కొలతలు తీసి అధికారులు గుర్తించారు.ఈ సుద్ద తవ్వకాలకు సంబంధించిన మైనింగ్,రెవెన్యూ అధికారులు మొఖా పంచనామా శుక్రవారం పంచుల సమక్షంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా తాండూరు మైనింగ్ ఏడి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ. .ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ సుద్ద తవ్వకాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.మండల పరిధిలోని సర్వే నెంబర్ 14లో పెద్ద మొత్తంలో అక్రమ సుద్ద తవ్వకాలు జరిగినట్లు గుర్తించామని,సుమారు 4,323 మెట్రిక్ టన్నుల సుద్దను సర్వే నంబర్ 14 పక్క ఉన్న పొలాల్లో నిల్వ చేసినట్లు తాము సంయుక్తంగా గుర్తించామని,పూర్తి విచారణను వేగవంతం చేసిన అనంతరం అక్రమ సుద్ద తవ్వకాలపై మైనింగ్ శాఖ, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పెనాల్టీలు వేయడం జరుగుతుందని అన్నారు.ఈ విచారణలో పెద్దేముల్ మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ రిచర్డ్స్ సైమన్,మండల ఇంచార్జి సర్వేయర్,ఆయా శాఖల ఇతర సిబ్బంది,తదితరులు ఉన్నారు.




## ఏ ఎరువులను ఎంత మేర వాడాలి...!



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండలంలోని గైగొల్లపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, భూసార పరీక్షను నిర్వహించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ..భూసార పరీక్షలను ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ విధంగా చేయించుకోవడం వల్ల మన భూమిలో పోషక విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని దానినిబట్టి అదనంగా ఏ మోతాదులో పోషకాలను అందించాలి.ఏ ఎరువులను ఎంత మేర వాడాలి అన్నది తెలుస్తుందని వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహించబడతాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని భూసార పరీక్ష యొక్క విశ్లేషణ పత్రాన్ని 15 నిమిషాల్లో రైతుకు అందజేస్తామని డిజిటల్ గ్రీన్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ జ్యోతి తెలిపారు. అనంతరం డిజిటల్ గ్రీన్లీడ్ కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ..ఈ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయిరాం మరియు రైతులు పాల్గొన్నారు.

## రీజినల్ బేస్ బాల్ ఛాంపియన్ సత్యశోధక్ స్కూల్



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఆర్మూర్ మినీ స్టేడియం క్రీడా మైదానంలో ఈనెల 21నుండి 24 వరకు జరిగిన మేజర్ లీగ్ బేస్ బాల్ అండర్ 11 ఛాంపియన్ షిప్ పోటీలలో నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్ జట్టు) విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య తెలిపారు. రీజినల్ స్థాయిలో లిగ్ దశలో నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్ ) జట్టుతో పాటు 12 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్లో నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్ జట్టు) తొర్లికొండ జట్టుపై ఘన విజయం సాధించి ఛాంపియన్లుగా నిలిచి మేజర్ లీగ్ బేస్ బాల్ కప్ ఇండియా హెడ్ ఇంచార్జ్ జపాన్ కు చెందిన మిస్టర్ రియో చేతుల మీదుగా ట్రోఫీని అందుకున్నారు.సత్యశోధక్ పాఠశాల జట్టులో పాఠశాలకు చెందిన నరేందర్,శ్రీహిత్ రెడ్డి, శ్రీకాంత్,శరత్ చంద్ర, తిరుపతి, సాత్విక్, జశ్వంత్, మనోజ్, హేమంత్,శ్రీవర్ధన్ ,రిత్విక్,సాయి సృజన్ లు సభ్యులుగా,పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు బాదావత్ సంతోష్, దండు అనిల్ లు కోచ్ మేనేజర్లుగా వ్యవహరించారు .కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జూన్ మొదటి వారంలో జరగనున్న జాతీయ మేజర్ లీగ్ బేస్ బాల్ ఇండియా కప్ -2025 పోటీలకు నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్) జట్టు ఎంపికైంది. నిజామాబాద్ రీజినల్ లీగ్ బేస్ బాల్ అండర్11 విభాగంలో సత్యశోధక్ పాఠశాల జట్టు ఛాంపియన్ గా నిలవడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం పరుస్తూ జట్టు విజయానికి కృషి చేసిన పాఠశాల క్రీడాకారులను,కోచ్ మేనేజర్లను మరియు సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.




# బిజెపి ఉపాధి చట్టాన్నిపై కన్నెర్ర చేస్తుంది

- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టాన్నిపై కన్నెర్ వచ్చేసి ఎత్తివేసేందుకు పెద్ద కుట్ర పడుతుంది కాబట్టిఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు మండలం అల్లూరు,వడ్డమాను గ్రామాల్లో సిఐటియు జిల్లా నాయకులు ఉస్మాన్ భాషతో కలిసి ఉపాధి పనులను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.నాగేశ్వ రావు మాట్లాడుతూ..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలో భాగంగా రాష్ట్రానికి మూడు వేల కోట్లు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని పరారోపించారు గతంలో ఉపాధి కూలీల పనులు దగ్గర నీడ వసతి కల్పించేందుకు టెంట్ ఇచ్చేవారని, ప్రతిమేటుకి ప్రాథమిక చికిత్స కోసం మెడికల్ కిట్టు అందుబాటులో ఉండేదని వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా నివారించేందుకు మజ్జిగ ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసే వారిని నేడు అన్ని రద్దు చేశారని వారు ఆరోపించారు. గతంలో మంచినీటికి , గడ్డపారకు,గంపకు వేతనాలు ఇచ్చే వారిని నేటి వాటిని రద్దు చేశారన్నారు. జనవరి నుండి మే వరకు 10 శాతం నుండి 30 శాతం వరకు సమ్మర్ అలవెన్స్ ఇచ్చేవారని నేడు బిజెపి గవర్నమెంట్ వాటినన్ని రద్దు చేసిందని వారు ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు డబ్బులు ఇవ్వకుండా 10 వారాలుగా ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించకుండా



కాలయాపన చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నోరు విప్పి మాట్లాడకపోవడం విచారకర మన్నారు.ఉపాధి చట్టాన్ని రక్షించుకునేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.చంద్రబాబు నాయుడుకు ఉపాధి కూలీలు కావాలో మోడీ కావాలో తేల్స్ కోవాలని ఆయన చెప్పారు ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తామని వారి హెచ్చరించారు.కొత్తగా పనులు చేసుకునేందుకు జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్డమాను గ్రామ ఉపాధి కూలీలు ఐదు కిలోమీటర్లు వెళ్లి పనిచేస్తున్నారని వారికి ఆటో రవాణా చార్జీలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి కూలీలందరికీ పనిముట్లు ఇవ్వాలని వారు కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఉపాధి కూలీలు కులం మతం ప్రాంతం అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో వడ్డేమాన్ గ్రామానికి చెందిన కృష్ణుడు ,ఎల్.హరినాథ్ రెడ్డి,ఆంజనేయులు ,హుస్సేన్ బి, జయమ్మ ,పుష్పావతి ,లక్ష్మీ, రేణుక ,మమ్మద్ హుస్సేన్, ప్రభాకర్,రంగసామి,ఎల్ల రాజు,శ్రీనివాసులు, మహేశ్వరి, అల్లూరు గ్రామస్తులు బి.వెంకట రాముడు, బి.స్వాములు ,డ్రైవర్ శీను తదితరులు పాల్గొన్నారు.

# సుద్ద తవ్వకాలపై విచారణ చేపట్టిన మైనింగ్ రెవెన్యూ అధికారులు

- పెద్దేముల్ మండలం తింసాన్ పల్లి గ్రామ శివారులోని 14 సర్వే నంబర్ లో పెద్ద మొత్తంలో అక్రమ సుద్ధ తవ్వకాలు జరిగినట్లు గుర్తించిన మైనింగ్, రెవెన్యూ అధికారులు
- దాదాపు 4,323 మెట్రిక్ టన్నుల సుద్ధను తవ్వి ఇతర పొలాల్లో నిల్వ చేసినట్లు గుర్తించిన అధికారులు
- అక్రమ సుద్ధ తవ్వకాలపై ప్రభుత్వ,మైనింగ్ నియమ నిబంధనల ప్రకారం త్వరలో పెనాల్టీలు వేస్తాం
- ఏలాంటి అనుమతులు లేకుండా,ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ సుద్ద తవ్వకాలు చేపడితే చట్టరీత్యా కఠినచర్యలు తప్పవు
- తాండూర్ మైనింగ్ ఏడి సత్యనారాయణ

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**పెద్దేముల్ మండల పరిధిలోని తింసాన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 14 లో జరిగిన సుద్ద తవ్వకాల నేపధ్యంలో శుక్రవారం మైనింగ్, రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో సంయు క్తంగా తనిఖీలు చేపట్టి విచారణ చేసి కొలతలు తీశారు. తింసాన్ పల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 14 లో పెద్ద మొత్తంలో అక్రమ సుద్ద తవ్వకాలు జరిపినట్లు మైనింగ్,రెవెన్యూ అధికారుల విచారణలో తేలింది.ఈ అక్రమ సుద్ద తవ్వకాలు జరిపిన వ్యక్తులు సర్వే నెంబర్ 14 లో సుద్ద తవ్వకాలు జరిపి పక్కానే ఉన్న పొలాల్లో సుద్ద ఖనిజాలను పెద్ద మొత్తంలో నిల్వ చేసినట్లు అధికారులు గుర్తించారు.అందులో భాగంగా సర్వే నెంబర్ 15,17 లలో 1335. 51 క్యూబిక్ మీటర్ల సుద్దను అక్రమంగా తవ్వి నిల్వ చేసినట్లు అదే విధంగా సర్వేనెంబర్ 14/ఈ/1 (పట్టాదారు పేరు పినేముల అనితా రెడ్డి) భూమిలో 1547.05 క్యూబిక్ మీటర్ల సుద్ద ఖనిజాలను నిల్వ చేసి ఉంచినట్లు అధికారులు గుర్తించారు.మొత్తం దాదాపు 4,323 మెట్రిక్ టన్నుల సుద్దను అక్రమంగా తవ్వి నిల్వ చేసినట్లు అన్ని రకాల కొలతలు తీసి అధికారులు గుర్తించారు.ఈ సుద్ద తవ్వకాలకు సంబంధించిన మైనింగ్,రెవెన్యూ అధికారులు మొఖా పంచనామా శుక్రవారం పంచుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తాండూరు మైనింగ్ ఏడి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ..ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ సుద్ద తవ్వకాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.మండల పరిధిలోని సర్వే నెంబర్ 14లో పెద్ద మొత్తంలో అక్రమ సుద్ద తవ్వకాలు జరిగినట్లు గుర్తించామని,సుమారు 4,323 మెట్రిక్ టన్నుల సుద్దను సర్వే నంబర్ 14 పక్క ఉన్న పొలాల్లో నిల్వ చేసినట్లు తాము సంయుక్తంగా గుర్తించామని,పూర్తి విచారణను వేగవంతం చేసిన అనంతరం అక్రమ సుద్ద తవ్వకాలపై మైనింగ్ శాఖ, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పెనాల్టీలు వేయడం జరుగుతుందని అన్నారు.ఈ విచారణలో పెద్దేముల్ మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ రిచర్డ్స్ సైమన్,మండల ఇంచార్జి సర్వేయర్,ఆయా శాఖల ఇతర సిబ్బంది,తదితరులు ఉన్నారు.



# అందాల కాశ్మీర్ లో అగ్నివర్షం..?
## (రక్తంతో తడిసిన పూలవనం కన్నీటి గాథ)

పార్టు...1
తెల్లని మంచు కొండల మధ్య
గలగల పారే జలధారల సంగీతం
పచ్చని పచ్చిక మైదానాల్లో
పరుగెత్తే గుర్రపుస్వారీ కలలు...

బోటులో షికారులు...
మంచుతో చిరునవ్వుల
చిన్నారుల ఆటలు పాటలు...
ఆహా ! అందమైన యాపిల్
తోటలు...

రమణీయమైన అందమైన
అతిసుందరమైన మనోహరమైన
కనువిందైన పసందైన ప్రకృతి
అందాలను తిలకించి
పులకించి పోయే వేళ...

ఆ నేలపై అడుగులు వేసే వేళ...
జీవితం ఒక హెూళీ పండుగ...
గుండెల్లోన కురుస్తుంది
మల్లెపూలవాన
కలల కశ్మీరం ఒక స్వర్గ ధామం...
నేడు జరిగింది మారణ
హెూమం...

ఆ కలల నదిలో అల్లకల్లోలం
ఆర్మీ దుస్తుల్లో ఉగ్రవాదులు
ప్రత్యక్షం...
తుపాకి తూటాలతో విచక్షణా
రహితంగా కాల్పులు జరుపుతూ
వీరవిహారం...

పార్టు...2
ఎటుచూసినా శవాల గుట్టలే...
ప్రకృతి అందాలను ఆస్వాదించే
అమాయకపు పర్యాటకుల
హాహాకారాలే
ఆర్తనాదాలే...పారె రక్తపుటేరులే...

కాళ్ళేవేళ్ళా పడినా కాళ్ళపారాణి
ఆరని హనీమూన్ కోసం వచ్చిన
నవవధువు
కళ్ళముందే భయంకరమైన
కాల్పులు...
క్షణాల్లో... శవమై నేలకొరిగిన
భర్త...

కన్నబిడ్డల కట్టుకున్న భార్యల
కళ్ళెదుటే
కసాయి ముష్కరులు కర్కశంగా
జరిపిన
కాల్పుల్లో భర్తలెందరో రక్తపు
మడుగుల్లో
గిలగిల కొట్టుకుంటూ శవాలై
మిగిలిన
హృదయ విదారక విషాధకర
దృశ్యం...

నిన్నటి పహల్‌గామ్‌లోని
మినీ స్విట్జర్లాండ్ బైసరిన్ లోయ
నేడు
అమాయకపు టూరిస్ట్ ల
శ్మశానవాటిక.

వారు పర్యాటకులు కాదు...
ప్రకృతిని ఆరాధించే
పాదయాత్రికులు
వారు యోధులు కాదు...
అందాన్ని ఆస్వాదించే ప్రేమ
పక్షులు...
కానీ "టెర్రరిస్టులు టూరిస్టులే
టార్గెట్" గా
పేల్చిన తుపాకీ తూటాలకు
బలైపోయారు
పచ్చని పచ్చిక బయళ్ళలో
రక్తపు మడుగుల్లో శవాలై
మిగిలారు...

ఎటు చూసినా కన్నీటి నదుల
ప్రవాహమే
రెక్కలు విరిగి నేలకొరిగిన
శాంతికపోతాలే

ఎరుపెక్కిన సూర్యుని మౌన
రోదనలే...
ఆరోజు కాశ్మీర్ శాలువా రక్తంతో
తడిసింది

వారు మనుషులు కాదు
ఉన్మాదులు....ఉగ్రవాదులు...
మతోన్మాదులు...రక్తంత్రాగే
రాబందులు
మానవత్వంలేని మానవ
మృగాలు...
మరణమృదంగం వాయించే
ఆర్మీ దుస్తుల్లో వచ్చిన
మృత్యుదూతలు...
వారు నరమేధ యజ్ఞానికి
పర్యాటకుల్ని
బలి తీసుకున్న నరరూప
రాక్షసులు...

పార్టు...3
పహల్ గామ్ లో
బైసరిన్ లోయలో
పర్యాటకులు...ఉగ్రవాదుల
తూటాలకు బలైన శాంతి
పుష్పాలు
నేడు శాశ్వత నిద్రలోకి
జారుకున్నవారి ఆత్మలు
కంపించిన కాశ్మీరు
మంచుకొండల్లో
పక్షులై పచ్చని వృక్షాలపై
నిత్యం సంచరిస్తూనే ఉంటాయి...

కానీ కాశ్మీర్ కొండల్లో ఎక్కడ దాగి
ఉన్నా
పట్టుకొని ఆ ఉగ్రవాద నక్కల
తలలు నరికి
బైసరిన్ లోయలో వ్రేలాడ
దీసిననాడే...
వారి రక్తపుధారలతో ఆ నేల
తడిసిననాడే..

ప్రపంచదేశాల్లో పాక్ ను
ఏకాకిని చేసిననాడే...
కోలుకోలేని దెబ్బ తీసిననాడే...
గుర్తుండే గుణపాఠం
నేర్పిననాడే...

ఉగ్రమూకల్ని
వేటాడి వేటాడి వెంటాడి
ఉరికంబం ఎక్కించిన నాడే...
తల్లి భరతమాత నుదుట
ఉగ్రవాదుల రక్తతిలకాన్ని
దిద్దిననాడే...

వీరసైనికులందరు
విజయగర్వంతో
జయహెూ జయహెూ భారత్
అంటూ
ఎర్రకోటపై రెపరెపలాడే
త్రివర్ణ పతాకానికి సెల్యూట్
చేసిననాడే...

పర్యాటకుల ఆత్మలు
శాంతించేది...
140 కోట్లమంది భారతీయుల
గుండెల్లో రగిలే అగ్నిపర్వతాలు
చల్లారేది..

వారికిదే...
మా కన్నీటి వీడ్కోలు...
మా ప్రగాఢ సంతాపం...
మా అశృనయనాలతో అక్షరార్చన..


ఉగ్రవాదులకు ఒక్కటే హెచ్చరిక...
ఓ మూర్ఖులారా..!
ఓ ముష్కరులారా..!
మీ తుపాకుల ధ్వనితో
కాశ్మీర్ లో "శాంతిని"
మట్టుబెట్టలేరు
నేడు మీరు ప్రతి తూటా వెనక
రాసుకున్న
రక్త చరిత్రే రేపు
మీకు..."మరణశాసనం"...!!




రచన
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్...
901107845020

# ఓపెన్ పరీక్షల్లో చూచి రాతలు....!

- కీలక పాత్ర పోషించిన చీఫ్ సూపరింటెండెంట్
- డిపార్ట్మెంట్ ఆఫీసర్
- సహకరించిన ఇన్విజిలేటర్లు
- మాస్ కాపీయింగ్ సహకరించిన ఎనిమిది మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు
- విద్యార్థుల నుంచి భారీగా వసూలు చేసిన ఇన్విజిలేటర్లు
- ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ఇంచార్జ్
- ఎగ్జామ్స్ సెంటర్ కు డిపార్ట్మెంటల్ ఆఫీసర్


**మెదక్ ప్రతినిధి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రెగ్యులర్ గా పాఠశాలకు, కళాశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారి కోసం ప్రభుత్వం అవకాశం కల్పించేందుకు ఓపెన్ పరీక్షలు నిర్వహిస్తోంది. మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఓ పరీక్షా కేంద్రంలో జరుగుతున్న ఓపెన్ పరీక్షలు సూపరింటె ండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఇన్విజిలేటర్లు డబ్బులు తీసుకుని పరీక్ష రాయిస్తు న్నట్టు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఫిర్యాదు అందడంతో స్టేట్ స్పెషల్స్ స్కాడ్ అధికారి ఆ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఆ సమయంలో విద్యార్థుల పుస్తకాలు పెట్టుకొని పరీక్ష రాసిన విషయాన్ని గుర్తించారు దీంతో 11 మందిని డిబార్ చేశారు.అలాగే మాస్ కాపీయింగ్ కు పాల్పడుతున్న విద్యార్థులకు ఇన్విజిలేటర్ల ప్రమేయం ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లగా 8 మంది ఇన్విజిలేటర్లకు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్,షోకాజు నోటీసులు జారీ చేశారు అలాగే ఇన్విజిలేటర్లను మార్చినట్లు కూడా ఆయన తెలిపారు. పేపర్ కి ఇంత మాట్లాడుకుని పరీక్షలు రాసే విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మాస్ కాపీయింగ్ కు సహకరించిన ఎనిమిది మంది స్కూల్ అసిస్టెంట్ లకు షోకాజు నోటీసులు అందజేశాడు జిల్లా విద్యాశాఖ అధికారి అందులో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ స్కూల్ అసిస్టెంట్ సామ్య, ఎస్జిటీ సిహెచ్ మాధవ్, ఎం.మహేష్ స్కూల్ అసిస్టెంట్, మొగులయ్య, స్కూల్ అసిస్టెంట్ కీరు, స్కూల్ అసిస్టెంట్ శ్రీ జ్యోతి,స్కూల్ అసిస్టెంట్ బి.శేఖర్,స్కూల్ అసిస్టెంట్ శ్రీకాంత్ గౌడ్,లకు జిల్లా విద్యాధికారి షోకాజ్ నోటీసులు జారి చేసినట్ల తెలిపారు.



## వివాహ వేడుకల్లో హాజరైన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని జహీరాబాద్ పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాల్లో మరియు న్యాల్కల్ మండల్ ఎస్.ఆర్.కె గార్డెన్ లో మిర్జాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మల్ రెడ్డి,తమ్ముని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్..వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చంద్రప్ప ముంగి నరసింహా రెడ్డి,సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,బిజీ సందీప్,మొహమ్మద్ మోయిన్,బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

- పర్యాటకులపై దాడి అమానుషం
- అల్లాదుర్గం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు




**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జమ్ము కాశ్మీర్ లోని పహల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి చంపడం అమానుషమని, ఉగ్రవాదాన్ని కేంద్ర ప్రభుత్వం లని అల్లాదుర్గం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు అన్నారు.శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడు తూ..అమాయకులైన 26 మంది పర్యాటకులను దారుణంగా చంపడం తీవ్రమైన నేరమని,ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దేశ రక్షణ కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉండాలని ఇలాంటి సంఘటనలు మరల పునరావతం కాకుండా ఉండేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాదులను ఏరి పారేయాలని ఆయన కోరారు.

## చీమలదరి గ్రామాన్ని సందర్శించిన బీహార్ రాష్ట్రానికి చెందిన సర్పంచులు



- ఎంపీడీవో విజయలక్ష్మి






**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ అభివృద్ధి చెందుతున్న తరుణంలో మోమిన్ పేట్ మండల పరిధిలోని చీమలదరి గ్రామ అభివృద్ధిని తిలకించడానికి బీహార్ రాష్ట్రానికి చెందిన సర్పంచులు హాజరయ్యారని డిఎల్పిఓ సంధ్యారాణి ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. రాజేంద్రనగర్ లోని తెలంగాణ ఐఆర్.డిలో శిక్షణ పొందుతున్న 30 మంది సర్పంచులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా చీమలదరి గ్రామ అభివృద్ధిని చూసి అభినందించారు.సిసి రోడ్లు అంగన్వాడి కేంద్రాలు నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీని చూసి అభినందించారు. అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు స్లయిడ్ స్లో ద్వారా వివరించారు. డి.ఎల్.పిఓ గ్రామపంచాయతీ పరిపాలన గురించి వివరణ ఇచ్చారు అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు మాజీ సర్పంచి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదగిరి పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకే - పట్లోళ్ల సంజీవ రెడ్డి





**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** “ఇళ్లు లేని నిరుపేదల కండ్లలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం” అని నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మనూర్ మండలంలోని దుధగోండ గ్రామపంచాయతీ పరిధిలోని గట్ లిగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. “ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయల విలువైన ఇళ్లు మంజూరు చేస్తూ,వారి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది,” అన్నారు.ఇటీవల టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించిన ఆయన, “ఒకే ఒక్క నిరుపేద కుటుంబానికైనా ఇల్లు కట్టించిన పాపాన పోలేదు” అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే వేలాది మంది పేదలకు ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి,మాజీ సర్పంచ్ రాజు,ధనరాజ్ పాటిల్,గ్రామ పెద్దలు,కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండలం పోత్ను రు గ్రామానికి చెందిన పెరిక సాగర్ ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందాడు. సిరికొండ ఎస్ఐ ఎల్.రామ్ అందించిన వివరాల ప్రకారం 24 -4 -2025 గురువారం నాడు ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడని శుక్రవారం 25 నాడు మధ్యాహ్నం దాదాపు 3 గంటల సమయంలో సిరికొండ నుండి బైపాస్ వెళ్లే దారి చిన్న వాల్గోట్ గ్రామ శివారులో రోండ్ల పెద్ద లింగం వ్యవసాయ బావిలో కాలకృత్యాలు నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మరణించారని తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఎల్.రామ్ తెలిపారు.



## కొత్తపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు

**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ దేవత శ్రీ.శ్రీ.శ్రీ.రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. అనంతరం మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మేక పోతులు, కోడిపుంజులతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. తమను సల్లంగా చూడు తల్లీ అంటూ..మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో యువతులు, చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల కోసం జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 2న మెదక్ కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని మండల వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు కిష్టయ్య కోరారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు,యుడిఐడి కార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాలో మండలంలోని ఆయా గ్రామాల వికలాంగులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగస్వాములు కావాలని 24 గంటల వికలాంగుల మహాధర్నాల జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బేతయ్య, భూమమ్మ,నారాయణ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది అని చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్ అన్నారు. చౌడాపూర్ మండలం హీర్లవాగు తండాకి చెందిన లబ్ధిదారురాలు విస్లవత్ జయకి వారి ఇంటి దగ్గరికి వెళ్లి రూ.60 వేల రూపాయల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లా డుతూ..అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. పరిగి నియోజక వర్గంలోనీ ప్రజలకు ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకువస్తే స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళి అట్టి సమస్యలను పరిష్కరిస్తారని మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరోజినమ్మ గుట్ట పరిశీలిన...!




**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామ పరిధిలోగల సరోజనమ్మ గుట్ట అభివృద్ధికి ప్రణాళిక రూపొందించినట్లు పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులతో కలిసి సరోజినమ్మ గుట్టను పరిశీలించారు. ప్రధానంగా గుట్టపై భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులతో పాటు, ప్రహరీ గోడ, సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జీర్ణోద్ధారణ దశలో ఉన్న ఏడు దేవాలయం సైతం పునర్నిర్మించనున్నట్లు తెలిపారు. గుట్ట అభివృద్ధి కోసం సింహ అసోసియేట్స్ సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, రామచంద్రపురం తహసిల్దార్ సంగ్రం రెడ్డి,మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి,సుచరిత కొమరయ్య,సింహ అసోసియేట్స్ చైర్మన్ నరసింహ,స్థానికులు పాల్గొన్నారు.

## మిల్లర్ల మాయాజాలం....!

- తరువు పేరుతో నిలువు దోపిడి

**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండలంలో నీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియోజక వర్గం పరిధిలోని వివిధ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు రక రకాలుగా కొర్రీలు పెడుతూ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ..ఆరుగాలం శ్రమించి పండించిన పంటను రైతుల నుంచి మిల్లర్లు అధికారులతో కుమ్మకై క్వింటాకు ఐదు నుండీ ఏడు కేజీల తరుగు తీస్తూ నిలువు దోపిడి చేస్తున్నారు అని గుండా ఉపేందర్ రెడ్డి బీజేపీ జిల్లా నాయకులు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలులో మిల్లర్లు పెత్తనం చెలాయిస్తూ రైతులను నూకలు పేరుతో ఇష్టం వచ్చినట్టు తరుగు తీస్తూ వుండటంతో రైతుల కంట్లో కన్నీరు చూడవలసి వస్తుంది.కొనుగోలు చేసిన ధాన్యముకు వెంటనే ట్రక్కు షీట్ రైతుకు అందచేయవలసి ఉన్నప్పటికీ , అధికారులు దీనికి విరుద్ధంగా మిల్లర్లు చేతిలో పెడుతున్నారు. దీనినే అదునుగా భావించిన మిల్లర్లు నిలువు దోపిడి చేయటంతో రైతుల పాలిట శాపంగా మారుతోంది.




### మిల్లర్లకు అసలు రైతులకు ఏమీ సంబంధం

దిగుమతులు చూసుకోవలసింది భాధ్యత అధికారులు పూర్తిగా విస్మరించి రవాణా భాధ్యత రైతుల మీద నెడుతూ చోద్యం చూస్తున్నారు.కాటాలు పూర్తి కాగానే ట్రక్కు షీట్ యే ఒక్క రైతుకు ఇవ్వడం లేదు. హమాలీ ఖర్చు కూడా రైతుల నుంచి వసూలు చేస్తూ..వాటిని రైతుల ఖాతాలో జమ చేయకుండా మోసం చేస్తున్నారు.ఇప్పటి అయినా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.

## గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం



- పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రైతుల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎపుడు ముందు వరుసలో ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, అన్నారు.శుక్రవారం చౌడాపూర్ మండల ంలోని చౌడాపూర్,మరికల్,మల్కాపూర్, కొత్తపల్లి ,గ్రామాల లో పరిగి ఎంఎల్ఏ రామ్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించిచారు.ఈ సందర్భంగా చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిరు నిడ వసతులు కల్పించాలి అని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారు అని అన్నారు. రైతులు అందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మి యొక్క వరి ధాన్యాన్ని అమ్ముకోవాలి అని అన్నారు.ప్రభుత్వం సన్నారకం వడ్ల పైన క్వింటాల్ కి రూ.2320 తో పాటు అదనంగా క్వింటాల్ కి 500 ల రూపాయల బొనస్ కూడా చెలిస్తుంది అని అన్నారు.దీనిని రైతు సోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు.మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, మాజీ సర్పంచ్ శేఖర్,నరసింహ రెడ్డి .సత్య కుమార్, రాజేందర్ రెడ్డి,వెంకటయ్య,మన్యం,శ్రీను, రఘు, బలరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పహల్గం ఘటన నిరసిస్తూ ముస్లింల భారీ ర్యాలీ




**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని నరికి శవాలను కుక్కలకు, కాకులకు వేయాలని ఇస్నాపూర్ మస్జీద్-ఏ- ఇబ్రాహీం మౌలానా ముఫ్తి సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ అన్నారు. శుక్రవారం పటాన్ చేరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో మైనార్టీ సీనియర్ నాయకులు మెరాజ్ ఖాన్,ముస్లిం మతపెద్దల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రార్థనలకు వచ్చిన ముస్లింలు పహల్గాం దారుణంను నిరసిస్తూ నల్లరిబ్బన్లు చేతికి ధరించి జుమ్మా ప్రార్థనలు చేశారు. అనంతరం వారు హిందుస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండాలతో, ప్లకార్డులతో తీవ్రవాద వ్యతిరేక నిరసన కార్యక్రమం నిర్వహించారు. పాకిస్థాన్ వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మసీదు మౌలాన మాట్లాడుతూ.. తీవ్రవాదాన్ని భారతీయ ముస్లింలు అంగీకరించరన్నారు. హిందు సోదరులను మతంపేరున పహల్గాంలో దారుణంగా చంపడం సిగ్గుచేటన్నారు. మానవత్వం కె మచ్చ అన్నారు.పాకిస్థాన్ ప్రేరేపిత తీవ్రవాదులు దేశంలోని హిందు, ముస్లింల మధ్య చిచ్చు రేపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే అన్ని కఠిన చర్యలను ముస్లింలు స్వాగతిస్తారని ఆయన తెలిపారు.ఈ దారుణంకు పాల్పడిన ఉగ్రవాదులను ప్రపంచంలో ఏ మూల దాక్కున్న ప్రధాని వదలవద్దని, పట్టుకు ని ఢిల్లీ నడిబొడ్డున ఉరితీయాలని కోరారు. వారి శవాలను కుక్కలకు,కాకులకు పారవేయాలని డిమాండ్ చేశారు. తీవ్రవాదులను తాము దేశంలోని ఏ ముస్లిం స్మశానవాటికలో ఖననం చేయనీయమన్నారు. ప్రపంచంలోని గొప్పదేశాల్లో మనదేశం అగ్రస్థానంలో ఉంటుందని స్పష్టం చేశారు. పాకిస్థాన్తో యుద్ధం చేస్తే ముస్లింలు కేంద్ర ప్రభుత్వంకు మద్దతుగా నిలుస్తారన్నారు. మెరాజ్ ఖాన్ మాట్లాడుతూ.. పహల్గాం దారుణంను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదులను పట్టుకుని ఉరితీయాలని ఆయన కోరారు. తీవ్రవాదుల దాడిలో మరణించిన హిందు సోదరుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్ పై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని గుణపాఠం నేర్పాలని కోరారు.భారత ప్రభుత్వానికి ,సైన్యానికి మద్దతుగా తాము ఉంటామని స్పష్టం చేశారు.

# భూ భారతి చట్టం రైతుల చుట్టం



- భూమి హక్కులు భద్రం..భూ సమస్యల సత్వర పరిష్కారం
- రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు
- నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం గూర్చి అవగాహన సదస్సును సిరికొండ మండల కేంద్రంలో గల రైతు వేదికలో వ్యవసాయ దారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతూ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సెక్షన్ ఫోర్ రూల్ 4 అండ్ షెడ్యూల్ ఏ రికార్డుల్లో తప్పుల సవరణ. హక్కుల రికార్డుల్లో తప్పులు సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేనివారు హక్కుల రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తులు చేసుకోవచ్చు.రెవెన్యూ డివిజనల్ అధికారి జిల్లా కలెక్టర్లు ఈ దరఖాస్తులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. వీరు తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టర్ భూమి ట్రిబ్యునల్ లో ఆపిల్ దాఖలు భూభారతిలో చేసుకోవచ్చు.

### ధరణిలో ఈ అవకాశం లేదు

ఇంతకుముందు ఉన్న ధరణి చట్టంలో రికార్డుల సవరణ కోసం నియమం లేదు.తప్పుల సవరణకు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సిందే.సెక్షన్ ఫైల్ పై అండ్ షెడ్యూల్ బి. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అండ్ మ్యూజిటేషన్. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి, హక్కుల రికార్డుల్లో మార్పులు చేసి, పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ టేషన్ ఒకే రోజు సాగు జరిగిపోతుంది. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ ప్రక్రియ. స్లాట్ బుకింగ్ స్టాంపు డ్యూటీ రిజిస్ట్రేషన్ అండ్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు నిర్దేశించిన తేదీనాడు భూభారతి చట్టంలో ఉన్న నమూనాలలో కానీ రిజిస్ట్రేషన్ అండ్ స్థిరాస్తి బదలాయింపు చట్ట ప్రకారం సొంత దస్తవేజు వ్రాసుకుని సమర్పించాలి. దస్తావేజుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం భూమి పటం ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుండి సమర్పించాలి. రికార్డుల్లోని వివరాలతో డాక్యుమెంట్ లోని వివరాలు సరిపోలి,రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న భూమి నిషేధిత జాబితాలో లేకుండా ఉండి పి. ఓ. టి, ఎల్. టి. ఆర్, అమల్లో ఉన్న ఇతర చట్టాలను ఉల్లంఘించకుండా ఉన్నట్లయితే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేస్తారు.విను వెంటనే భూభారతిలో నమోదు చేసి పాత పాస్ పుస్తకం ఉంటే అందులో నమోదు చేయడం లేదా కొత్త పాస్ పుస్తకం జారీ చేయడం చేస్తారు. సవరించిన భూభారత్ రికార్డులు రిజిస్ట్రేషన్ దస్తావేజుకు జతపరుస్తారు.న్యూట్రిషన్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ, డివిజనల్ అధికారికి, ఆపై జిల్లా కలెక్టర్కు అపీలు భూభారతిలో చేసుకోవచ్చు.

### ధరణిలో ఈ అవకాశం లేదు

ఇంతకుముందు ఉన్న ధరణి చట్టం ప్రకారం సొంత డాక్యుమెంట్ రాసుకోవడానికి అవకాశం లేదు, సర్వే మ్యాప్ లేదు,యూనిట్ అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు వెళ్లడం తప్ప ఆపిల్ కు అవకాశం లేదు. అని రైతులకు వివరించారు. ఎవరికైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. మార్పులు చేర్పులు చేయాలన్న సూచనలు సలహాలు కూడా ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రతి గ్రామంలో సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ధరణిలో లేనివి భూభారతిలో చట్టం రూపొందించారని, అలాగే సులువైన పద్ధతిలో రైతులకు రైతులకు తక్కువ సమయంలో మేలు చేయడానికి భూభారతి చట్టం ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందన్ ,జాయింట్ కలెక్టర్, ఇన్చార్జి ఆర్డిఓ స్రవంతి,తహసిల్దార్ రవీందర్ రావు,ఎంపీడీవో మనోహర్ రెడ్డి,ఆర్ఐలు గంగారాజ్యం, నాగన్న, వ్యవసాయ అధికారి నర్సయ్య, సొసైటీ అధ్యక్షుడు చల్లం గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, కమ్మర్పల్లి ఏఎంసి డైరెక్టర్ లు సంపత్ రెడ్డి, రిక్కముత్తన్న, సీనియర్ వ్యవసాయ రైతు గొల్ల ఎర్రన్న, ప్రభుత్వ అధికారులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## ఓగులపూర్ గేట్ సమీపాన బస్ షెల్టర్ ఉందా? లేదా..?

- నిరుపయోగంలో ఉన్న బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకురావాలి
- ఇంకొన్నాళ్లైతే ఇక్కడ బస్ షెల్టర్ ఉండేనా అంటారేమో
- అధికారుల పనితీరుపై మండిపడుతున్న ప్రయాణికులు




**కోటపల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కోటపల్లి మండల పరిధిలోని ఓగులపూర్ గేట్ వద్ద ఉన్న ప్రయాణికుల కొరకు నిర్మించిన బస్ షెల్టర్ ప్రజలకు షెల్టర్ ఇవ్వడానికా లేక ప్రైవేట్ వ్యక్తులు వినియోగించుకోవడానికా అసలే ఎండా కాలం అప్పుడప్పుడు బీకరంగా వీస్తున్న గాలివానల వల్ల ప్రయాణికులకు ఎంత ఇబ్బందులు ఎదురవుతున్నాయో అందరికీ తెలిసిందే కాబట్టి ఈ బస్ షెల్టర్ విషయంలో ప్రయాణికులు ఒక్కొక్కరు ఒక్కోవిధంగా మాట్లాడుతున్నారు.ఆ బస్ షెల్టర్ ను ఎవ్వరు అనగా ఏ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోరు అక్కడ నుండి ప్రయాణించే ప్రయాణికులు ఒకానొక సందర్భంలో వర్షం పడితే ఎక్కడికి వెళ్ళాలో తెలియక అక్కడే ఉన్న చెట్టు మొదాటన కూర్చుండిపోతారు. మరికొందరు జబ్బు వాసననైనా భరించి లోపలికి వెళ్ళి బరించలేక కూర్చుంటారు. ఇక పోతే దానిని ఓగులపూర్ ఇందోల్ తదితర గ్రామస్థులు ప్రయాణ సౌకర్యార్థం ఉపయోగించుకోవడం తక్కువ అక్కడే ఉండే ప్రైవేటు వ్యక్తులు తమ సొంత అవసరాలకు ఉపయోగించుకోవడం ఎక్కువ ఇంకా కొన్ని రోజులు ఇలానే ఊరుకుంటూ పోతే దానిని కబ్జా చేసినా కూడా ఎవ్వరు నోరు మెదపని వైనం అక్కడకు వెళ్ళి చూస్తే కళ్లకు కట్టినట్లు కనపడుతుంది బస్ షెల్టర్ ఉపయోగంలో లేకపోవడం వల్ల అక్కడ కూర్చోవాల్సిన ప్రయాణికులు పక్కనే ఉన్న షాప్ ముందల కూర్చుని కాలం వెళ్లదీస్తున్నారు.ఇప్పటికైన అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కనీసం ఈ వేసవి మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకునైనా అధికారులు ప్రయాణికుల సంక్షేమం నిమిత్తం నిరుపయోగంగంలో ఉన్న బస్ షెల్టర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమే

- వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా అధికారి ఇందిరా



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** 36 సంవత్సరాలుగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న వెనుకబడిన తరగతుల శాఖ మహబూబ్ నగర్ జిల్లా అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారి ఖోల విఠల్,పదవి విరమణ సన్మాన కార్యక్రమం రాజీవ్ విద్యా మిషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబ్ నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా అధికారి ఆర్.ఇందిరా పాల్గొని ప్రసంగించారు.వెనుకబడిన తరగతుల శాఖలో విధులు నిర్వహించి అంకిత భావంతో పని చేసి అందరి మన్ననలు పొంది నేడు పదవి విరమణ చేయుచున్న కోలా విఠల్ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని పదవి విరమణ తర్వాత తమ సమాజానికి తమ సేవలను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మూసి డిప్యూటీ కలెక్టర్ శివకుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు సుబ్బా రెడ్డి,ఉమాపతి భీమా రాజు,బానోత్ శంకర్ నాయక్,టేక్మాల్ తహసిల్దార్ తులసీ రామ్,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ గోపాల్, విద్యుత్ శాఖ ఏఈ ప్రకాష్,విశ్రాంత అధికారులు గోపాల్, ఖోల పాండురంగం,రిటైర్డ్ బిహెచ్ఎల్ ఉద్యోగి ఖోల రంగారావు, మోతిలాల్ మాజీ ఎంపీటీసీ సుదర్శన్,దేవి సింగ్ రవీందర్,గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్,గణేష్ నవీన్, యస్వంత్ లు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పటాన్ చేరు డివిజన్ అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఐదు కోట్ల 40 లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ ను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు డివిజన్ పరిధిలోని బండ్ల గూడ నేతాజీ నగర్, సీతారామయ్య కాలనీ, గోకుల్ నగర్,తదితర కాలనీలలో ఐదు కోట్ల 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు,పార్కులు, అంతర్గత మరుగు నీటి కాలువలు, విధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు మరో రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాలలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహా రెడ్డి,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## 139వ,మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలను త్రిప్పి కొట్టండి



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిరికొండ మండల కేంద్రంలోని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి మేడే పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా కార్యదర్శి ఆర్.రమేష్ మాట్లాడుతూ..1886లో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నేడు పాలక వర్గాలు రద్దుచేసి కార్మికలను బలిపశువులను చేశారు అన్నారు. యాంత్రికరణతో శ్రామికుడు 8 గంటలకు బదులు నాలుగు గంటలు చేసినా సరిపోతుంది కానీ పెట్టుబడుదారుడు కానుగుల రక్త మాంసం పీల్చడానికి 12 గంటల వరకు పనిచేపిస్తూ శ్రమ దోపిడి చేపిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడు సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేసిందన్నారు. మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలు చేయడం వలన కార్మికులను కార్మికులను కట్టు బానిసలుగా చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఒకపక్క 15 లక్షల కోట్ల రాయితీలు పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు ప్రకటించి కార్మికులను విస్మరించి వారి పుట్ట కొడుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు యజమానియానికి అప్పగిస్తూ కారి కార్మికుల ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు.కార్మిక వర్గం ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు అర్థం చేసుకొని ఇక పోరాటంలో మమేకమై సమాజంలో సాధనకు కృషి చేయాలి అన్నారు. కార్మిక పోరాట దినం మేడేను గ్రామ గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్,జి.సాయ రెడ్డి,బోర్రన్న,బాల కిషన్,సుజాత, సాయవ్వ రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో మోటివ్ పరిశోధన కోసం గీతంలో అత్యాధునిక ఏడీఏఎస్ ప్రయోగశాల

- విజయవంతంగా బహిరంగ ప్రయోగ నిర్వహణ
- బోధన,పరిశోధనకు ఉపయుక్తం



**పటాన్ చేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ,ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) అత్యాధునిక అడ్వాన్స్ డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) ప్రయోగశాలను నెలకొల్పింది. డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి దార్శనిక నాయకత్వంలో ఈ ఆధునిక సౌకర్యాన్ని సమకూర్చుకున్నారు. ఏడీఏఎస్ ల్యాబ్ లో 77 గిగాహెర్జ్ రాడార్ వ్యవస్థతో సహా అధునాతన స్వల్ప-శ్రేణి రాడార్లు, స్వయంప్రతిపత్తి, సెమీ-అటానమస్ వాహన సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న రంగంలో పరిశోధన, ప్రయోగాలకు మద్దతు ఇచ్చే వివిధ మాడ్యూళ్లు ఉన్నాయి. శుక్రవారం ఈ రాడార్ ను ఉపయోగించి అధ్యాపకులు బహిరంగ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇది వివిధ రకాల ఆటోమోటివ్ లక్ష్యాలను సంగ్రహించి,డేటా సేకరించగా, దానిని బోధన, పరిశోధన రెండింటిలోనూ వినియోగిం చుకోనున్నారు.ఈ ప్రయోగశాల అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలో చురుకుగా పాల్గొనడానికి, పరిశోధనా పత్రాలను ప్రచురించడానికి తోడ్పడనుంది. అంతేగాక,పరిశ్రమ, ప్రభుత్వ సంస్థల సహకారంతో ఆర్థిక సౌజన్యంతో కూడిన పరిశోధన, కన్సల్టెన్సీ ప్రాజెక్టులను కొనసాగించడానికి గణనీయమైన అవకాశాలను కల్పిస్తుంది.ఈఈసీఈ విభాగంతో పాటు, ఆటోమోటివ్ ఆవిష్కరణ కోసం కృత్రిమ మేధస్సు, లోతైన అభ్యాస పద్ధతులను వర్తింపజేయడానికి వాస్తవ-ప్రపంచ డేటాను అందించడం ద్వారా ఇది కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ కొత్త ఏడీఏఎస్ ప్రయోగశాలతో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఉన్నత విద్యను అందించడంలో ఆవిష్కరణ, పరిశోధన, పరిశ్రమ సహకారాలను పెంపొంది ంచడంలో గీతం నిబద్ధతను బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నారు.

## పాక్‌లో ఉగ్రదాడులకు భారత్ ప్లాన్

- రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు
- పాక్‌కు తిరిగి చేరుకుంటున్న పౌరులు

**ఇస్లామాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పూర్తి యుద్ధానికి బదులుగా, విస్తృత ఉగ్రవాద దాడిని ప్లాన్ చేస్తోందని ఆరోపించారు.మా సమాచారం ప్రకారం, భారత దేశం పూర్తి యుద్ధానికి బదులుగా పాకిస్తాన్ అంతటా విస్తృత ఉగ్రవాద దాడులను ప్లాన్ చేస్తోంది. ఆ ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము. అయితే, అలా జరిగితే, అది ప్రతిఫలంగా ఉంటుంది. పాక్ పౌరులు సురక్షితంగా లేకుంటే, వారిపై దాడి జరిగితే, భారత పౌరులు సురక్షితంగా ఉండరు. భారత్ చేసిన దాడి కారణంగా ఒక్క పాకిస్తాన్ పౌరుడు మరణించినా, భారతదేశం భారీ మూల్యం చెల్లించేలా చేస్తాం అని ఆసిఫ్ అన్నారు. పాకిస్తాన్ తన సార్వభౌమాధికారం, భద్రతకు ఏదైనా ముప్పు కలిగితే దృఢమైన ప్రతిస్పందన ఎదుర్కొంటారని భారత్‌కి వార్నింగ్ ఇచ్చింది. భారత్ రాజకీయ ఎజెండానున ముందుకు తీసుకెళ్లడానికి పహల్గామ్ వంటి సంఘటనల్ని వాడుకుంటుందని పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ- సమావేశం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్తాన్ అభివర్ణించింది.



## ప్రజా సమస్యల వినతుల స్వీకరించిన ఎమ్మెల్యే

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూర్ నియోజకవర్గం గ్రీవెన్సెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నందికొట్కూరులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రీవెన్సెస్ ( ప్రజాపిర్యాదుల స్వీకరణ ) కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుండి సమస్యలతో కూడిన వినతులను స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి సంబందిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపప్రధాని ఇషాక్‌దార్ వ్యాఖ్యలు అమానుషం

- టెర్రరిజాన్ని పోషించేదిగా ఉన్నాయి
- క్రికెటర్ డానిష్ కనేరియా పోస్ట్

**లాహోర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఘటనపై పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు విమర్శలకు దారితీశాయి. ఉగ్రవాదులను 'స్వాతంత్ర్య సమరయోధులు' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశారు. దీనిపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై ప్రశ్నల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ ఉప ప్రధాని ఉగ్రవాదులను ఫ్రీడమ్ ఫైటర్స్ అంటూ సంబోధించారు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు-అయిందని డానిష్ పోస్టు పెట్టాడు. ఇప్పటికే పాకిస్థాన్ ఉగ్రవాదులను కాపాడటంతోపాటు ఆశ్రయం కల్పించడంపై డానిష్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాక్ లేదా ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టంచేశాడు. నేను ఇక్కడ పాకిస్థాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదం చేతిలో పాక్ తీవ్రంగా బాధపడుతోంది. శాంతికోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారు కాదు. నేను గర్వంగా పాక్ క్రికెట్ జెర్సీని ధరించా. మైదానంలో నా చెమటను చిందించా. చివరికి నన్ను ట్రీట్ చేసిన విధానం కూడా పహల్గాం బాధితులకు భిన్నంగా లేదు. హిందువుగా ఉన్నందుకే లక్ష్యంగా మారా. ఉగ్రవాదాన్ని సమర్థించేవారు సిగ్గుపడాలి. హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి. నేనెప్పుడైనా మానవత్వం, వాస్తవం వైపే నిలబడతా. పాకిస్థాన్ ప్రజలు కూడా ఇలానే ఉంటారని భావిస్తున్నా. వారిని తప్పుదోవ పట్టించొద్దని సుదీర్ఘమైన పోస్టు పెట్టాడు. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించకపోవడంపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా విమర్శలు గుప్పించాడు.